RNI NO.APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శనివారం । 8 । ఆగస్టు । 2026

# ప్రజా అవసరాలే ప్రాధాన్యంగా అభివృద్ధి పనులు : ఎమ్మెల్యే జారే ఆదినారాయణ

**కొత్తూరులో ఇందిరమ్మ ఇళ్లకు శంకుస్థాపన**

**దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో బోర్‌వెల్,**

**మరుగుదొడ్ల బ్లాక్ నిర్మాణ పనులకు శ్రీకారం**



అశ్వారావుపేట, ఆగస్టు 7 (తెలంగాణ వాణి): ప్రజలకు అవసరమైన మౌలిక సదుపాయాలను అందుబాటులోకి తీసుకు రావడమే లక్ష్యంగా ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి సారథ్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం చేపడుతున్న అభివృద్ధి కార్యక్రమాలను గ్రామస్థాయిలో అమలు చేస్తున్నామని ఎమ్మెల్యే జారె ఆదినారాయణ అన్నారు. శుక్రవారం దమ్మపేట మండలంలో పర్యటించిన ఆయన పలు అభివృద్ధి కార్యక్ర మాల్లో పాల్గొన్నారు.

**పేద కుటుంబాలకు సొంతింటి కల సాకారం**

మం డలంలోని పార్కలగండి పంచాయతీ పరిధిలోని కొత్తూరు గ్రామంలో ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణానికి ఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు. సొంత ఇల్లు లేని పేద కుటుంబాలకు ప్రభుత్వం అండగా నిలుస్తోందని తెలిపారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి చేకూరేలా కృషి చేస్తానని పేర్కొన్నారు.అనంతరం దమ్మపేట తహసీల్దార్ కార్యాలయంలో బోర్‌వెల్‌ను ఎమ్మెల్యే ప్రారంభించారు. వివిధ పనుల కోసం ప్రతిరోజూ కార్యాలయానికి వచ్చే ప్రజలకు తాగునీటి సౌకర్యం అందుబాటులోకి రానుందని తెలిపారు. అలాగే కార్యాలయానికి వచ్చే ప్రజల సౌకర్యార్థం మహిళా శక్తి క్యాంటీన్, మరుగుదొడ్ల నిర్మాణానికి శంకుస్థాపన చేశారు. ప్రభుత్వ కార్యాలయాలకు వచ్చే సామాన్య ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించేందుకు చర్యలు తీసుకుంటున్నామని అన్నారు.

**పర్యావరణ పరిరక్షణ ప్రతి ఒక్కరి బాధ్యత**

వనమహోత్సవంలో భాగంగా పలు ప్రాంతాల్లో ఎమ్మెల్యే మొక్కలు నాటారు. మొక్కలు నాట డంతో పాటు వాటిని సంరక్షించడం ప్రతి ఒక్కరి బాధ్యత అని అన్నారు. వనమహోత్సవం వంటి కార్యక్రమాలతో గ్రామాలు, పట్టణాల్లో పచ్చదనం పెంచడంతో పాటు పర్యావరణాన్ని పరిరక్షించి భవిష్యత్ తరాలకు ఆరోగ్య కరమైన వాతావరణాన్ని అందించవచ్చని పేర్కొన్నారు.ప్రజలకు అవ సరమైన పనులను గుర్తించి వాటిని దశలవారీగా పూర్తి చేసేందుకు ప్రభు త్వం కృషి చేస్తోందని ఎమ్మెల్యే తెలిపారు. నియోజకవర్గ అభివృద్ధికి ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజల సహకారంతో ముందుకు సాగుతామని అన్నారు.ఈ కార్యక్రమాల్లో ట్రైనీ కలెక్టర్, దమ్మపేట తహసీల్దార్ ఎం. మురళి, స్థానిక సర్పంచులు, కాంగ్రెస్ పార్టీ జిల్లా, మండల నాయకులు, సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.

## ముర్రు పాలు బిడ్డకు అమృతం లాంటివి మండల వ్యాపితంగా తల్లిపాల వారోత్సవాలు



అశ్వారావుపేట ఆగస్టు7 (తెలంగాణ వాణి) ప్రపంచ తల్లిపాల వారోత్సవా ల్లో భాగంగా తల్లిపాల వారో త్సవాలు ర్యాలీలు నిర్వహించా రు ముందుగా ఆసుపాక సెక్టర్ లోని పాకల గూడెం వినాయక పురం, మామిళ్ల వారి గూడెం అంగన్వాడి సెంటర్లో టీచర్లు బి వాణి, పి సత్యవతి, శ్రీనివా సమ్మ, జగద,కృష్ణవేణి, రుక్మిణి ప్రవీణసులోచనవరలక్ష్మి జయ మ్మలక్ష్మి దుర్గవెంకటలక్ష్మి శకుం తల లక్ష్మి వెంకటరమణ అక్క మ్మ సుజాత ఆధ్వర్యంలో గర్భి ణీలకు సీమంత కార్యక్రమం ని ర్వహించారు ఈ సందర్భంగా టీచర్లు మాట్లాడుతూ తల్లిపా లు పిల్లలకు అమృతం లాంటి వని బిడ్డ పుట్టిన వెంటనే బిడ్డ కు ముర్రు పాలు పట్టించాలని తల్లులను కోరారు. తల్లిపాలు ప్రాముఖ్యత గురించి వివరించా రు ఈ కార్యక్రమంలో సర్పంచ్ కోర్సరాజేష్ వైస్ సర్పంచ్ పాను గంటి శ్రీనువినాయకపురం స ర్పంచ్ రాజుసెక్రటరీ కార్తీక్ గ్రామ పెద్దలుతల్లులు పిల్లలు తదిత రులు పాల్గొన్నారు.

## జూనియర్ కళాశాల అభివృద్ధికి రూ. 5 లక్షల నిధులు కేటాయింపు ఎమ్మెల్యే జారే



అశ్వారావుపేట ఆగస్టు 7 (తెలంగాణ వాణి) అశ్వారావుపేట ప్రభుత్వ జూని యర్ కళాశాల అభివృద్ధి మరి యు విద్యార్థులకు మెరుగైన వి ద్యామౌలిక వసతులు కల్పిం చే దిశగాఎమ్మెల్యే జారె ఆదినారా యణరూ.5 లక్షల నిధులను కే టాయించారుఈనిధులతో కళా శాలలో స్టేజ్ నిర్మాణం,స్టడీ అవ ర్స్‌కు అవసరమైన ఏర్పాట్లు ఫ్లో రింగ్ పనులుఆర్వో ప్లాంట్ మర మ్మతులు తదితర అభివృద్ధి ప నులనుచేపట్టనున్నారు.ఈ సం దర్భంగా సంబంధిత అభివృద్ధి పనులకుఎమ్మెల్యే శంకుస్థాపన చేశారు.ఈ సందర్భంగా విద్యా ర్థులను ఉద్దేశించి ఎమ్మెల్యే మా ట్లాడుతూ, ప్రభుత్వ జూనియర్ కళాశాలకు అవసరమైన అన్ని మౌలిక వసతులను దశలవారీ గా కల్పించేందుకు తాను కృషి చేస్తానని తెలిపారు. విద్యార్థు లుతమలక్ష్యసాధన పట్ల పట్టుదల క్రమశిక్షణ, అంకితభావం తో ముం దుకు సాగి చదువుల్లో ప్రతిభ కనబరిచి కళాశా లకు మంచి పేరు తీసుకురావాలని సూచిం చారు. విద్యార్థులు విద్య పై ప్రత్యేక శ్రద్ధ కనబరిచి ఉత్తమ ఫలితాలు సాధించాలని ఆకాం క్షించారు.అదేవిధంగా విద్యా ర్థు ల శారీరక దారుఢ్యం మరియు సమగ్ర అభివృద్ధిని దృష్టిలో ఉం చుకుని కళాశాల ప్రాంగణంలో వాకింగ్ ట్రాక్‌తో పాటు జిమ్‌ను కూడా ఏర్పాటు చేయనున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు విద్యార్థుల కు విద్యతో పాటు శారీరక ఆరో గ్యంక్రీడా సామర్థ్యాల అభివృద్ధి కిఅవసరమైనవసతులు కల్పిం చేందుకు ప్రాధాన్యత ఇస్తామని పేర్కొన్నారువిద్యార్థుల భవి ష్య త్తు ఉజ్వలంగా ఉండేందుకు ప్ర భుత్వం మరియు ప్రజాప్రతిని ధుల సహకారంతోప్రభుత్వ జూ నియర్ కళాశాల అభివృద్ధికి ని రంతరం కృషి చేస్తామని ఎమ్మె ల్యే తెలిపారు.ఈ కార్యక్రమం లో అశ్వారావుపేట మున్సిపల్ వైస్ చైర్మన్ జూపల్లిరమేష్ బా బు వార్డ్ కౌన్సిలర్ నార్లపాటి మ హేష్ ప్రిన్సిపాల్ అల్లు అనిత ప్ర భుత్వ ఉన్నత స్థాయి అధికారు లు కళాశాల అధ్యాపకులు సి బ్బంది విద్యార్థిని విద్యార్థులు పాల్గొన్నారు.

## సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీగా బాధ్యతలు చేపట్టిన జి.రాజేంద్ర ప్రసాద్

**జీఎం (పర్సనల్)ల నుండి సన్మానం, శుభాకాంక్షలు**




కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 7 (తెలంగాణ వాణి) సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీగా నియామకమైన జి.రాజేంద్ర ప్రసాద్‌ను జీఎం (పర్స నల్)లు సన్మానించారు.కార్పొరేట్ పర్సనల్ డిపార్ట్మెంట్‌లోని పీఎం వింగ్‌లో ఏజీఎం (పర్సనల్)గా పనిచేస్తూ పదోన్నతిపై సింగరేణి ఎడ్యుకేషన్ సొసైటీ సెక్రటరీగా నియమితులైన జి.రాజేంద్ర ప్రసాద్ ఈనెల 1న బాధ్యతలు చేపట్టారు.ఈ సందర్భంగా శుక్రవారం సింగరేణి ఎడ్యుకేషనల్ సొసైటీ కార్యాలయంలో జీఎం(పర్సనల్) ఐఆర్ అండ్ పీఎం జి.వి.కిరణ్ కుమార్, జీఎం (పర్సనల్) ఈఈ అండ్ ఆర్సి ఏజేఎం మురళీధర రావు, జీఎం(పర్సనల్) వెల్ఫేర్, సీఎస్ఆర్ & సెక్యూరిటీ కే.అజయ్ కుమార్ లు జి.రాజేంద్ర ప్రసాద్‌ను మర్యాదపూర్వకంగా కలిశారు.

## ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శంగా తీర్చిదిద్దుతాం

**అభివృద్ధికి రూ.100 కోట్ల నిధులు**

**ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ : మంత్రి పొంగులేటి**



ఖమ్మం, ఏదులాపురం, ఆగస్టు 7 (తెలంగాణ వాణి): ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సి పాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం ప్రత్యేక కార్యాచరణతో ముందుకు సాగుతోందని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి అన్నారు. మున్సిపాలిటీ సమగ్ర అభివృద్ధికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రూ.100 కోట్ల నిధులు మం జూరు చేశారని తెలిపారు. గురువారం ఏదులాపురం మున్సి పాలిటీ పరిధిలోని 22, 23 వార్డుల్లో జరుగుతున్న అభివృద్ధి పనులను జిల్లా కలెక్టర్‌తో కలిసి క్షేత్రస్థాయిలో పరిశీలిం చారు. రహదారులు, పార్కులు, డ్రైనేజీలు, పచ్చదనం, మౌలిక వసతుల కల్పనతో పాటు భవిష్యత్ అభివృద్ధి ప్రణాళికలపై అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, ఇటీవల ఏర్పాటు చేసిన



ఏదులాపురం మున్సిపాలిటీని రాష్ట్రంలోనే ఆదర్శ మున్సి పాలిటీగా తీర్చిదిద్దేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఇందుకోసం కోట్ల రూపాయల నిధులు కేటాయించినట్లు తెలిపారు. ప్రజలకు అవసరమైన అన్ని మౌలిక వసతులను దశలవారీగా కల్పిస్తూ, పరిశుభ్రమైన, పచ్చదనంతో కూడిన ఆధునిక మున్సిపాలిటీగా అభివృద్ధి చేస్తామని పేర్కొన్నారు. అభివృద్ధి పనుల్లో ఎలాంటి నిర్లక్ష్యాన్ని సహించబోమని స్పష్టం చేసిన మంత్రి, ప్రతి పనిని నాణ్యతతో, ప్రజలకు ఉపయోగపడే విధంగా, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. ప్రజల అవసరాలను దృష్టిలో ఉంచుకుని రోడ్లు, పార్కులు, తాగునీటి సదుపాయాలు, వీధి దీపాలు, డ్రైనేజీ వ్యవస్థలను మరింత మెరుగుపర్చాలని సూచించారు. పరిశీలన సందర్భంగా స్థానిక ప్రజలతో మాట్లాడిన మంత్రి వారి సమస్యలను అడిగి తెలుసుకుని, వాటి పరిష్కారానికి అవసరమైన చర్యలు వెంటనే తీసుకో వాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం ప్రజల సంక్షేమం, పట్టణాభివృద్ధికి అత్యంత ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్ రెడ్డి, ఏదులాపురం మునిసిపల్ చైర్ పర్సన్ అనిత, వైస్ చైర్మన్ తమ్మినేని నవీన్,ఆర్ అండ్ బి ఎస్ఈ యుగంధర్, పంచాయతీ రాజ్ ఎస్.ఈ. వెంకట్ రెడ్డి,ఏదులాపురంముని సిపల్ కమీషనర్ శ్రీనివాస్,విద్యుత్ శాఖ ఎస్ఈ శ్రీనివాస చారి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్,ఆర్డీఓ శ్రీనివాస్,సంబంధిత అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, కాలనీవాసులు, తదితరులు పాల్గొన్నారు..

## ఆల్ఫోర్స్ పాఠశాలలో అంగరంగ వైభవంగా మెహేంది ఉత్సవ్ బోనాల సంబరాలు






నిర్మల్ - భైంసా: ఆగస్టు 07(తెలంగాణ వాణి ప్రతినిధి) తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాల వైభవాన్ని ప్రతిబింబించే బోనాల పండుగను నిర్మల్ జిల్లా భైంసా పట్టణంలోని ఆల్ఫోర్స్ పాఠశాలలో అత్యంత ఘనంగా నిర్వహించారు. మెహేంది ఉత్సవ్‌తో పాటు జరిగిన బోనాల వేడుకల్లో విద్యార్థులు సంప్రదాయ దుస్తుల్లో పాల్గొని పండుగ శోభను తీసుకొచ్చారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఆల్ఫోర్స్ విద్యాసంస్థల చైర్మన్ డాక్టర్ వి. నరేందర్ రెడ్డి హాజరై అమ్మవారికి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం బోనాలు సమర్పించి ఉత్సవాలను ప్రారంభించారు. విద్యార్థులు డోలు వాయిద్యాల నడుమ పోతురాజుల నృత్యాలు,జానపద కళారూపాలతో అందరినీ అలరించారు.పాఠశాల ప్రాంగణమంతా తెలంగాణ సంస్కృతి ఉట్టిపడేలా పండుగ వాతావరణం నెలకొంది.ఈ సందర్భంగా డాక్టర్ వి. నరేందర్ రెడ్డి మాట్లాడుతూ, తెలంగాణ సంస్కృతి, ఆచారాలు,సనాతన ధర్మ విలువలు ప్రతి విద్యార్థికి తెలియాల్సిన అవసరం ఉందన్నారు.ఆధునిక విద్యతో పాటు భారతీయ సంప్రదాయాలపై అవగాహన పెంపొందించడం విద్యాసంస్థల బాధ్యత అని పేర్కొన్నారు. విద్యార్థులు తమ మూలాలను, పండుగల విశిష్టతను గుర్తుం చుకొని సంస్కృతిని భావితరాలకు అందించాలని పిలుపుని చ్చారు. మెహేంది ఉత్సవం సందర్భంగా విద్యార్థినులు మైదాకు ప్రాముఖ్యతను వివరించారు. ఆషాఢ మాసంలో మెహేంది ధరించడం ఆరోగ్యపరంగా ప్రయోజనకరమని,ఇ ది భారతీయ సాంప్రదాయంలో ప్రత్యేక స్థానం కలిగి ఉందని తెలిపారు.అనంతరం ఇటీవల నిర్వహించిన మాస పరీక్షలు, ఐఐటీ ప్రవేశ పరీక్షల్లో అత్యుత్తమ ప్రతిభ కనబరిచిన విద్యా ర్థులను డాక్టర్ వి. నరేందర్ రెడ్డి అభినందించి బహు మతులు అందజేశారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్,ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొని బోనాల వేడుకలను విజయవంతం చేశారు.



## ఎఫ్ఎఫ్ఎస్ యాప్‌లోనే ఎరువుల బుకింగ్





టేకులపల్లి, ఆగస్టు 7 (తెలంగాణ వాణి): ఎరువుల పంపిణీలో పారదర్శకత, రైతులకు సులభతర సేవలే లక్ష్యంగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన ఎఫ్ఎఫ్ఎస్ యాప్ ద్వారా టేకులపల్లి మండలంలో ఎరువుల బుకింగ్ ప్రక్రియ ప్రారంభమైంది. రైతులు యాప్‌లో అవసరమైన ఎరువులను ముందుగా బుక్ చేసుకుని కొనుగోలు చేయాలని ఏడీఏ లాల్‌చంద్, పీఏసీఎస్ అధ్యక్షుడు లక్కినేని సురేందర్‌రావు, ఏఓ అన్నపూర్ణ సూచించారు. రైతులు ఈ సౌకర్యాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ లక్కినేని సురేందర్, ఏడీఏ లాల్‌చంద్, ఏవో అన్నపూర్ణ, పలువురు రైతులు పాల్గొన్నారు.

## పీఆర్‌సీ కోసం నల్ల బ్యాడ్జీలతో నిరసన




టేకులపల్లి, ఆగస్టు 7 (తెలంగాణ వాణి): యూఎస్‌పీసీ పిలుపు మేరకు కోయగూడెం ఏహెచ్ఎస్‌లో హెచ్ఎం, ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి నిరసన తెలిపారు. పీఆర్‌సీ ప్రకటించే వరకు నిరసన కొనసాగుతుం దని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర కమిటీ సభ్యుడు బి.కిషోర్‌సింగ్ తెలిపారు. ఆగస్టు 12, 13న జిల్లా కేంద్రంలో, 29న హైద రాబాద్ ఇందిరాపార్క్ వద్ద మహాధర్నా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం డి. నాగేశ్వర రావు, ఉపాధ్యాయులు ఈపీ రాజు, కె. హేము, బాలరాజు, లక్ష్మీనారాయణ, బి. వెంకటేశ్వర్లు, సైదులు, మోతిలాల్, తారాబాయి, రమాదేవి, జానకీదేవి, మంగమ్మ, సునీత తదితరులు పాల్గొన్నారు.

## మోటార్ వర్కర్లకు సంక్షేమ బోర్డు, ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలి



కొత్తగూడెం, ఆగస్టు 7 (తెలంగాణ వాణి): మోటార్ వర్కర్లకు సంక్షేమ బోర్డు ఏర్పాటు చేసి ఈఎస్ఐ, పీఎఫ్ సౌకర్యాలు కల్పించాలని ఐఎఫ్‌టీయూ నాయకులు డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం అసిస్టెంట్ లేబర్ కమిషనర్ ఎం. కోటేశ్వరరావుకు వినతిపత్రం అందజేశారు. రాష్ట్రంలోని సుమారు 35 లక్షల మంది మోటార్ రంగ కార్మికులకు సంక్షేమ పథకాలు అమలు చేయాలని, ప్రమా దంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు రూ.10 లక్షల పరిహారం, ఇల్లు లేని వారికి స్థలం, నిరుద్యోగులకు సబ్సిడీపై వాహనాలు అందించాలని కోరారు. ఆర్టీవో కార్యాలయాల్లో అవినీతిని అరికట్టాలని, లేబర్ కార్యాలయాల్లో ఖాళీలను భర్తీ చేయాలని, ఆటో డ్రైవర్లకు ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు ఏటా రూ.12 వేల ఆర్థిక సహాయం అందించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మోటార్ వర్కర్స్ యూనియన్ ఐఎఫ్టియు రాష్ట్ర అధ్యక్షులు తోడేటి నాగేశ్వరరావు,జిల్లా ప్రధా న కార్యదర్శి డి మోహన్ రావు,జిల్లా అధ్యక్షులు మోత్కూరి మల్లికార్జునరావు, జిల్లా నాయకులు రేసు అంజయ్య, మారుతి రావు, వాసు, తదితరులు పాల్గొన్నారు.

# అర్హత ఉన్నా జేఎంఈటీలకు పదోన్నతులు లేవు

## జేఎంఈటీల దీక్షకు ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు

## ఈనెల 13న ఆర్ఎంసీతో చర్చలు : మిర్యాల రంగయ్య






**కొత్తగూడెం సింగరేణి ఆగస్టు 7 (తెలంగాణ వాణి)**

సింగరేణి లో 201617 బ్యాచ్ జూనియర్ మైనింగ్ ఇంజనీర్ ట్రైనీలకు పెండింగ్‌లో ఉన్న బ్యాక్‌డేటెడ్ ఓవర్‌మ్యాన్ పదోన్నతులు కల్పించాలని డిమాండ్ చేస్తూ జేఎంఈటీలు చేపట్టిన పోరాటానికి ఏఐటీయూసీ సంపూర్ణ మద్దతు ప్రకటించింది. గత మూడు రోజులుగా రిలే నిరాహారదీక్షలు చేస్తున్న జేఎంఈటీలు శుక్రవారం సాయంత్రం సింగరేణి ప్రధాన కార్యాలయం ఎదుట అర్ధనగ్న ప్రదర్శన నిర్వహించారు. ఈ నిరసనకు ఏఐటీయూసీ నాయకులు సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య మాట్లాడుతూ క్యాడర్ స్కీమ్ ప్రకారం అర్హత పూర్తిచేసుకున్నప్పటికీ 201617 బ్యాచ్‌కు చెందిన 400 మందికి పైగా జేఎంఈటీలు ఓవర్‌మ్యాన్ పదోన్నతుల కోసం ఏళ్లుగా ఎదురుచూస్తున్నారని తెలిపారు. అదే ఉద్యోగులతో ఓవర్‌మ్యాన్ బాధ్యతలు చేయిస్తూ ప్రమోషన్లు ఇవ్వకపోవడం అన్యాయమన్నారు. ఉద్యోగుల సీనియారిటీ, అర్హతలను పరిగణనలోకి తీసుకుని పెండింగ్ ప్రమోషన్లను బ్యాక్‌డేటెడ్‌గా అమలు చేయాలని డిమాండ్ చేశారు. జేఎంఈటీల సమస్యల పరిష్కారానికి ఏఐటీయూసీ కట్టుబడి ఉందన్నారు. ఈనెల 13న ఆర్ఎంసీ సమక్షంలో సింగరేణి యాజమాన్యంతో జరగనున్న చర్చల్లో జేఎంఈటీల పదోన్నతులు, సీనియారిటీ సమస్యలను ప్రధానంగా ప్రస్తావిస్తామని హామీ ఇచ్చారు. అనంతరం జీఎం పర్సనల్ కిరణ్‌కుమార్‌ను కలిసి జేఎంఈటీల సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. సమస్య పరిష్కారమయ్యే వరకు జేఎంఈటీల పక్షాన ఏఐటీయూసీ పోరాటం కొనసాగిస్తుందని స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఏఐటీయూసీ కేంద్ర కార్యదర్శి వంగ వెంకట్, బ్రాంచ్ కార్యదర్శి రమణమూర్తి, కేంద్ర ప్రచార కార్యదర్శి వీరస్వామి, సత్తుపల్లి కార్యదర్శి, నాయకులు సందబోయిన శ్రీనివాస్, హుమాయూన్, బండారి మల్లయ్య, జేఎంఈటీలు సుశీల్ కుమార్, వినయ్ గౌడ్, బైరి సాంబశివుడు, షహబాజ్ ఖాన్, విజయరాఘవ, అఫ్రోజ్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

# ఏరియా వర్క్ షాప్‌లో ఉన్న సమస్యలను పరిష్కరించాలి

## - జనరల్ మేనేజర్‌కు వినతి పత్రం ఇచ్చిన ఐఎన్టీయూసీ వైస్ ప్రెసిడెంట్ రజాక్



**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 7 (తెలంగాణ వాణి)**

ప్రభుత్వ రంగ సంస్థ అయిన సింగరేణి కొత్తగూడెం ఏరియా పరిధిలోని ఏరియా వర్క్ షాప్ లో ఉన్న సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ఐఎన్టీయూసీ కొత్తగూడెం ఏరియా ఉపాధ్యక్షులు ఎండి రజాక్ కోరారు. శుక్రవారం కొత్తగూడెం ఏరియా జి.ఎం ఆఫీస్ లో ఏరియా జనరల్ మేనేజర్ సి.హెచ్ వెంకట రమణను కలిసి వినతి పత్రం అందజేశారు. ముఖ్యంగా ఏరియా వర్క్షాప్ నందు 2021 నామ్స్ ప్రకారం అని 25 ప్లేడేలు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఎలక్ట్రికల్ సెక్షన్ సంబంధించి కొత్తగూడెం నుండి సత్తుపల్లి ఏరియా వరకు, రామవరం నుండి గౌతంపూర్ వరకు కాలనీలు మెయింటెనెన్స్, డిపార్ట్మెంట్స్ అన్ని మెయింటెనెన్స్ కు సరిపడ మ్యాన్ పవర్ లేదని వివరించారు. అలాగే ప్లేడే రోజు చాలా ఎక్కువ పని ఉంటున్న సరే, తక్కువ మ్యాన్ పవర్ కి ప్లేడే ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పంపు సెక్షన్, మిషన్ సెక్షన్ లలోని ఎమర్జెన్సీ పంపులు, పంపు కు సంబంధించిన మెటీరియల్ కోసం మిషన్ మీద పని చేయడానికి, మెయింటెనెన్స్ కు కేవలం ఐదు ప్లేడే లు మాత్రమే ఇవ్వడం జరుగుతుందని పేర్కొన్నారు. మిగతా సెక్షన్లు ఎలక్ట్రికల్ ఇండోర్ కు సంబంధించిన మోటార్ వర్క్స్, ఫ్యాబ్రికేషన్ కు సంబంధించి కొత్తగూడెం ఏరియాలో ఉన్న వికేసిఎం, పీ.వీ.కే-5 ఇంక్లైన్, ఆర్.సి.హెచ్.పి, సివిల్ డిపార్ట్మెంట్లోని రామవరం రుద్రంపూర్, సత్తుపల్లి జేవిఆర్ఓసిపి, కిష్టారం ఓపెన్ కాస్ట్, సత్తుపల్లి సి.ఎస్.పి, సివిల్ డిపార్ట్మెంట్ నుండి కొత్తగూడెం ఏరియా వర్క్ షాప్ కు తీసుకు వచ్చే పరికరాలను రిపేర్ చేయడం జరుగుతుందన్నారు. అందులో భాగంగా సత్తుపల్లి సిఎస్పిలో 12 నెంబర్స్ గేర్ హెడ్లు, ఫ్లూయిడ్ కప్లింగ్ లు, బంకర్లు, నంబర్ ఆఫ్ క్రషర్ల కు సంబంధించిన పనులు, ఓసి నుండి వచ్చే పంపులు, డిపార్ట్మెంట్ కు సంబంధించిన పనులు, ఇలా ఎన్నో పనులు ఉన్న కూడ వారికి ప్లేడేలు లేవని వివరించారు. ముఖ్యంగా కొత్తగూడెం ఏరియా, సత్తుపల్లి ఏరియాకు సంబంధించిన ఎలక్ట్రికల్ వర్క్స్, మెకానికల్ కు సంబంధించిన అన్ని పరికరాలు ఏరియా వర్క్ షాప్ లోనే రిపేర్ చేయడం జరుగుతుందని వివరించారు. 2021 నామ్స్ ప్రకారం 25 ప్లేడే లు మాత్రమే ఇవ్వడం జరుగుతుందన్నారు. ఇతర ఏరియాల వర్క్ షాప్ లలో ప్లేడేలు వారికి సరిపడా ఇవ్వడం జరుగుతుందన్నారు. గతంలో వర్క్ షాప్ నందు 300 నుండి 400 వరకు ఉద్యోగులు పని చేసేవారని, ఇప్పుడు వర్క్ షాప్ నందు ఉద్యోగులు కేవలం 108 మంది మాత్రమే చేయడం జరుగుతుందని తెలిపారు. అయితే అందులో 20 నుంచి 30 వరకు హెల్త్ ఇష్యూ, రిటైర్మెంట్ కి దగ్గర ఉన్నవాళ్లు ఎక్కువ ఉన్నారని, మ్యాన్ పవర్ తక్కువ వర్క్స్ ఎక్కువగా ఉండడంతో ఉద్యోగులు ఇబ్బంది పడుతున్నారని పేర్కొన్నారు. వాటిలో ముఖ్యంగా వర్క్ షాప్ నందు టెక్నీషియన్స్ రిటైర్మెంట్, అవుచున్నారని, వారి స్థానాల్లో ఎలక్ట్రిషన్స్, ఫిట్టర్స్ లను త్వరగా భర్తీ చేయాలని కోరారు. వర్క్ షాప్ నందు కొత్తగూడెం ఏరియా, సత్తుపల్లి ఏరియా ల వర్క్స్ చేయడం జరుగుతుందన్నారు. వర్క్స్ ఎక్కువగా ఉన్నాయి, ప్లేడే లు తక్కువగా ఉండడం వల్ల ఒక్కొక్కరికి ప్లే డే మూడు నెలలకి ఒకసారి వస్తుంది, కావున ప్లే డే లను పెంచగలరని డిమాండ్ చేశారు. వర్క్ షాప్ స్టోర్స్ నందు క్లర్క్, స్టోర్ మెటీరియల్ ఇష్యూ చేయడానికి జనరల్ అసిస్టెంట్ ను ఏర్పాటు చేయాలని తెలిపారు. వర్క్ షాప్ నందు టి, టిఫిన్, ఉద్యోగులకు సంబంధించిన క్యాంటీన్ హాల్ను త్వరగా ఏర్పాటు చేయాలన్నారు. సింగరేణి సంస్థ ఇచ్చే ఉత్తమ ఉద్యోగి అవార్డును వర్క్ షాప్ ఉద్యోగులకు కూడా ప్రతి సంవత్సరం ఇచ్చే విధంగా చూడాలన్నారు. వర్క్ షాప్ నందు పంపు సెక్షన్, మిషన్ షాప్ సెక్షన్, ఇండోర్ సెక్షన్, ఫ్యాబ్రికేషన్ సెక్షన్లకు ఈవోటీ నీ త్వరగా ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. కాలనీలలో, 3.3/33 కెవి నందు బ్యాక్ షిఫ్టో వర్క్ చేసే టెక్నీషియన్స్, ఏం.వి డ్రైవర్స్ కు, జనరల్ అసిస్టెంట్లకు రేన్ కోట్లు (ప్యాంట్ షర్ట్) ఇచ్చే విధంగా చూడాలని కోరడం జరిగింది. కావున ఏరియా వర్క్ షాప్ కు మ్యాన్ పవర్ అలాగే ప్లేడే లు పెంచే విధంగా చూడగలరని ఐఎన్టీయూసీ యూనియన్ ద్వారా వివరిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ యొక్క సమస్యల పై కొత్తగూడెం ఏరియా జి.యం సానుకూలంగా స్పందించి త్వరగా పరిష్కారం అయ్యే విధంగా చూస్తానని హామీ ఇచ్చినట్లు తెలిపారు.

# ఆర్ఎంపీల మితిమీరిన వైద్యం

# ప్రాణాలు పోతున్నా పట్టింపు లేదు




**సుజాతనగర్, ఆగస్టు 7 (తెలంగాణ వాణి)**

డాక్టర్లుగా కూడా పిలిపించుకునే అర్హత లేని ఆర్ఎంపీలు దర్జాగా ఇంజెక్షన్లు వేస్తూ, సెలైన్ బాటిళ్లు పెడుతూ స్టెరాయిడ్లు ఇస్తున్నారు. రోగి ఆహార అలవాట్లు, బరువు, ఆరోగ్య పరిస్థితితో సంబంధం లేకుండా మితిమీరిన స్టెరాయిడ్లు ఎక్కిస్తున్నారని ఆరోపణలు ఉన్నాయి. చిన్నపిల్లలకు సైతం అధిక మోతాదులో మందులు వాడడంతో తట్టుకోలేని వారి శరీర పరిస్థితి మరింత విషమిస్తోందని చెబుతున్నారు. పరిస్థితి చేయి దాటిపోయిన తర్వాత మెరుగైన వైద్యం కోసం అనే సాకుతో ఖమ్మంలోని ప్రైవేటు ఆస్పత్రులకు తరలిస్తున్నారు. అక్కడ కూడా రిఫరెన్స్ పేరుతో బిల్లులో 40 శాతం వరకు దండుకుంటున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇంత చేసినా ప్రాణాలు మాత్రం దక్కడం లేదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇలాంటి ఘటనే సుజాతనగర్‌లో చోటుచేసుకుంది. ముక్కుపచ్చలారని చిన్నారికి జ్వరం రావడంతో ఆర్ఎంపీని సంప్రదించారు. ఆ చిన్నారికి రెండు రోజుల పాటు వైద్యం చేసిన ఆర్ఎంపీ అనంతరం చేతులెత్తేశాడు. ఇక చేసేదేమీ లేక ఖమ్మానికి తీసుకెళ్లాలని సూచించాడు. అక్కడ చికిత్స పొందుతూ చిన్నారి ప్రాణాలు కోల్పోయింది. చిన్నారికి జ్వరం కంటే ఆర్ఎంపీ ఇచ్చిన మందుల అధిక మోతాదే ఆరోగ్యం క్షీణించడానికి కారణమైందని ఆరోపణలు ఉన్నాయి. ఇలా ఆర్ఎంపీల వైద్యం వల్ల ఎంతమంది ప్రాణాలు కోల్పోతున్నా కేసులు మాత్రం నమోదు కావడం లేదని విమర్శలు ఉన్నాయి. పోయిన ప్రాణాలు ఎలాగూ తిరిగి రావు... ఎంతో కొంత డబ్బు తీసుకోమని చెప్పే పెద్దమనుషులు ఉన్నంతకాలం ఆర్ఎంపీల తీరు మారదని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. అర్హతలకు మించి వైద్యం చేస్తున్నారని అధికారులకు తెలిసినా చర్యలు తీసుకోవడం లేదని ఆరోపిస్తున్నారు. దీని ఫలితంగానే సుజాతనగర్‌లో చిన్నారి మృతి జరిగిందని స్థానికులు అంటున్నారు. కనీస విద్యార్హతలు లేని వారు కూడా సుజాతనగర్ మండలంలో క్లినిక్‌లు నిర్వహిస్తూ సెలైన్లు పెడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. ఇది ఈ రోజు కొత్త కాదు. గతంలో కూడా ఆర్ఎంపీల వైద్యం వల్ల మరణాలు జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. అన్నీ తెలిసినా జిల్లా అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. రూ.50 వేలు, రూ.లక్షకు ప్రాణాలు వెలకట్టే పెద్దమనుషులు ఉన్నంతకాలం ఈ వ్యవస్థలో మార్పు రాదని ప్రజలు ఆవేదనవ్యక్తం చేస్తున్నారు.

# కర్ణాటకలో బంగారం రాగి వేటకు సింగరేణి శ్రీకారం

## దేవదుర్గ బ్లాక్‌లో 199.13 చదరపు కిలోమీటర్లలో అన్వేషణ.. ఐదేళ్లలో పూర్తి





**కొత్తగూడెం, ఆగస్టు 7 (తెలంగాణ వాణి):**

సింగరేణి సంస్థ ఖనిజ అన్వేషణ రంగంలో మరో కీలక అడుగు వేసింది. కర్ణాటక రాష్ట్రంలోని రాయచూర్, యాదగిరి జిల్లాల పరిధిలోని దేవదుర్గ బ్లాక్‌లో బంగారం, రాగి ఖనిజాల అన్వేషణకు రంగం సిద్ధమైంది. అన్వేషణ పనులు ప్రారంభించేందుకు కర్ణాటక మైన్స్ అండ్ జియాలజీ శాఖతో సింగరేణి సంస్థ ఒప్పందం కుదుర్చుకుంది. బెంగళూరులో గురువారం జరిగిన కార్యక్రమంలో కర్ణాటక డీఎంజీ డైరెక్టర్ రంగప్ప, సింగరేణి డైరెక్టర్ (ప్రాజెక్ట్స్ అండ్ ప్లానింగ్) కె. వెంకటేశ్వర్లు ఒప్పంద పత్రాలపై సంతకాలు చేశారు. ఒప్పందం ప్రకారం దేవదుర్గ ప్రాంతంలోని 199.13 చదరపు కిలోమీటర్ల విస్తీర్ణంలో ఖనిజ అన్వేషణను ఐదేళ్లలో పూర్తి చేయనున్నారు. ఈ సందర్భంగా కె. వెంకటేశ్వర్లు మాట్లాడుతూ.. దేవదుర్గ బ్లాక్‌కు గతంలోనే సింగరేణి లైసెన్స్ పొందిందని, తాజాగా అన్వేషణ ప్రారంభానికి అవసరమైన ఒప్పందం పూర్తయిందని తెలిపారు. ఇప్పటికే అధికారులను నియమించామని, త్వరలో సిబ్బందిని నియమించి రెండేళ్లలో జి-4 స్థాయి అన్వేషణను పూర్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నట్లు చెప్పారు. ఇతర రాష్ట్రంలో ఈ స్థాయిలో ఖనిజ అన్వేషణ చేపట్టడం సింగరేణి చరిత్రలో ఇదే తొలిసారని ఆయన పేర్కొన్నారు. 13 దశాబ్దాల అన్వేషణ అనుభవంతో ఈ ప్రాజెక్టును విజయవంతంగా పూర్తి చేస్తామని ధీమా వ్యక్తం చేశారు. అన్వేషణలో భాగంగా రిమోట్ సెన్సింగ్, జియోలాజికల్ మ్యాపింగ్, జియోఫిజికల్ సర్వేలు నిర్వహించడంతో పాటు ఎంపిక చేసిన ప్రాంతాల్లో డ్రిల్లింగ్ చేపట్టనున్నారు. సేకరించిన నమూనాలపై సమగ్ర పరిశోధనలు నిర్వహించి, మూలకాల విశ్లేషణను కొత్తగూడెంలోని సింగరేణి జియోసైన్స్ ల్యాబొరేటరీలో చేపట్టనున్నారు. అనంతరం నివేదికను కర్ణాటక మైన్స్ అండ్ జియాలజీ శాఖకు సమర్పించనున్నారు. కార్యక్రమంలో ఎక్స్‌ప్లోరేషన్ జీఎం పంకజ్ కులశ్రేష్ఠ, డీజీఎం (జియాలజీ) వి. రాజేశ్వర్, డీవైఎఫ్ఎం లక్ష్మీప్రియ, సీనియర్ లా ఆఫీసర్ ప్రభందిత తదితరులు పాల్గొన్నారు.

# పోలవరంతో భద్రాద్రికి పెనుముప్పు

- రాముడు ఇక్కడ.. భూములు అక్కడ' ఇక సాగదు!
- ఆంధ్రాలో విలీనం చేసిన ఐదు పంచాయతీలను తెలంగాణకు అప్పగించాలి
- సీతారామ, సీతమ్మధార ప్రాజెక్టులతో సాగునీరు ఇవ్వాలి
- ఇసుక లారీలతో దెబ్బతిన్న ఏజెన్సీ రహదారులకు వెంటనే మరమ్మతులు చేయాలి
- సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా






**కొత్తగూడెం, ఆగస్టు 7 (తెలంగాణ వాణి):**

రాష్ట్ర విభజన సమయంలో అశాస్త్రీయంగా ఆంధ్రప్రదేశ్‌లో విలీనం చేసిన ఐదు గ్రామ పంచాయతీలను తెలంగాణకు తిరిగి అప్పగించాలని సీపీఐ జిల్లా కార్యదర్శి ఎస్కే సాబీర్ పాషా డిమాండ్ చేశారు. ప్రజా చైతన్య యాత్రలో భాగంగా రెండో రోజు శుక్రవారం బూర్గంపాడు మండల పరిధిలోని సారపాకలో ప్రారంభమైన యాత్ర భద్రాచలం మీదుగా దుమ్ముగూడెం, చర్ల మండలాలను కలుపుకుని చర్ల మండలంలోని తిప్పాపురం గ్రామంలో ముగిసింది. భద్రాచలం, దుమ్ముగూడెం, చర్ల మండలాల్లో ప్రజలు ప్రజా చైతన్య యాత్రకు ఘన స్వాగతం పలికారు. నాయకులకు పూలమాలలు వేసి, హారతులు పట్టి ఆహ్వానం పలికారు. భద్రాచలం పట్టణంలో డాక్టర్ బీఆర్ అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసిన నాయకులు, తూర్పాక గ్రామంలోని జయరామరెడ్డి స్మారక స్థూపం, నరసాపురం గ్రామంలోని రావులపల్లి నాగభూషణం స్మారక స్థూపం వద్ద నివాళులర్పించారు. ఎర్రజెండాలతో సాగిన మోటార్‌సైకిల్ ర్యాలీలు, పాదయాత్రలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. దారి పొడవునా అరుణ పతాకాలను ఎగురవేయగా, ప్రజానాట్యమండలి ఆటపాటలు ఉత్సాహాన్ని నింపాయి. ఈ సందర్భంగా ఎస్కే సాబీర్ పాషా మాట్లాడుతూ ప్రజల హక్కులు, అస్తిత్వం, గిరిజనుల భవిష్యత్తును కాపాడేందుకు రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.

**'రాముడు ఇక్కడ.. భూములు అక్కడ' పరిస్థితికి ముగింపు పలకాలి**

భద్రాచలంలోని శ్రీ సీతారామచంద్రస్వామి ఆలయం తెలంగాణలో ఉండగా, దేవస్థానానికి చెందిన భూములు, ఆస్తులు ఆంధ్రప్రదేశ్‌లో ఉండటం చారిత్రకంగా, పరిపాలనా పరంగా, ఆధ్యాత్మికంగా సమంజసం కాదన్నారు. "రాముడు ఇక్కడ.. భూములు అక్కడ" అనే విరుద్ధ పరిస్థితికి కేంద్ర, రెండు రాష్ట్ర ప్రభుత్వాలు వెంటనే ముగింపు పలకాలని కోరారు. సీతారామ, సీతమ్మధార ప్రాజెక్టుల ద్వారా జిల్లాకు సమృద్ధిగా సాగునీరు అందించిన తర్వాతే నీటిని తరలించాలని డిమాండ్ చేశారు. ఎన్నో ఏళ్లుగా నిరీక్షణలో ఉన్న ప్రగళ్లపల్లి ఎత్తిపోతల పథకానికి వెంటనే నిధులు విడుదల చేసి పనులు ప్రారంభించాలని ప్రభుత్వాన్ని కోరారు.

**పోలవరంతో భద్రాద్రి మనుగడకే ముప్పు**

పోలవరం ప్రాజెక్టు భద్రాద్రి జిల్లా మనుగడకే పెను సవాలుగా మారిందని పాషా ఆందోళన వ్యక్తం చేశారు. బ్యాక్‌వాటర్ ప్రభావంతో గిరిజన గ్రామాలు, వ్యవసాయ భూములు, అడవులు, జీవనాధారాలు ప్రమాదంలో పడుతున్నాయని పేర్కొన్నారు. భద్రాద్రి ప్రజల ఆస్తులు, ప్రాణాలు, హక్కులను కాపాడేందుకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు తక్షణ చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. ప్రతి వర్షాకాలంలో గోదావరి వరదలు భద్రాచలం పట్టణంతో పాటు అనేక గ్రామాలకు శాపంగా మారుతున్నాయని, అయినప్పటికీ శాశ్వత పరిష్కారంపై పాలకులు నిర్లక్ష్య ధోరణి అవలంబిస్తున్నారని విమర్శించారు. వరద ముంపు నుంచి ప్రజలను రక్షించేందుకు నదీ తీరంలో శాస్త్రీయ ప్రమాణాలతో బలమైన కరకట్టలు నిర్మించి శాశ్వత వరద నియంత్రణ ప్రణాళికను అమలు చేయాలని కోరారు.

**ఏరియా ఆసుపత్రిలో వైద్యుల కొరత తీర్చాలి**

భద్రాచలం ఏరియా ఆసుపత్రిలో వైద్యుల కొరత తీవ్రంగా ఉన్నప్పటికీ ఖాళీల భర్తీపై ప్రభుత్వం స్పందించకపోవడం బాధాకరమన్నారు. జిల్లా ప్రజలకు మెరుగైన వైద్యం అందించేందుకు అన్ని స్పెషాలిటీల్లో వైద్యులను వెంటనే నియమించి, అవసరమైన సదుపాయాలు కల్పించాలని కోరారు. తరతరాలుగా సాగు చేస్తున్న గిరిజన రైతులకు పోడు భూములపై పెండింగ్‌లో ఉన్న హక్కు పట్టాలను వెంటనే ఇవ్వాలని, అటవీ హక్కుల చట్టాన్ని పూర్తిస్థాయిలో అమలు చేయాలని డిమాండ్ చేశారు.

**ఇసుక లారీలతో రహదారులు ధ్వంసం**

ఇసుక లారీల కారణంగా వాజేడు నుంచి భద్రాచలం వరకు ఉన్న ప్రధాన రహదారి అధ్వానంగా తయారైందని పాషా ఆరోపించారు. కాంట్రాక్టర్లు కోట్ల రూపాయలు సంపాదించుకుంటూ ఏజెన్సీ రహదారులను సర్వనాశనం చేస్తున్నారని విమర్శించారు. వెంటనే రహదారికి మరమ్మతులు చేపట్టి ప్రజల ప్రాణాలను కాపాడాలని డిమాండ్ చేశారు. ఏజెన్సీ ప్రాంతాల్లో గిరిజనుల భూములు, సహజ వనరులు, రాజ్యాంగబద్ధ హక్కులను పరిరక్షించడం ప్రభుత్వాల బాధ్యత అని పేర్కొన్నారు. ఏజెన్సీ ప్రాంత పరిరక్షణ కోసం సీపీఐ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి నిరంతర పోరాటాలు కొనసాగిస్తామని సాబీర్ పాషా స్పష్టం చేశారు. మువ్వా వెంకటేశ్వర్లు అధ్యక్షతన ప్రారంభమైన రెండో రోజు చైతన్య యాత్రలో సీపీఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు ముత్యాల విశ్వనాథం, కల్లూరు వెంకటేశ్వరరావు, మేయర్ మూడు గణేష్, జిల్లా కార్యవర్గ సభ్యులు పుల్లారెడ్డి, నరాటి ప్రసాద్, మున్నా లక్ష్మీకుమారి, చంద్రగిరి శ్రీనివాసరావు, కంచర్ల జమలయ్య, అడ్డగర్ల తాతాజీ, ఉప్పుశెట్టి రాహుల్, ఎస్కే ఫహీం, ఎస్వీఎస్ నాయుడు, పేరాల శ్రీనివాస్, మారేడి శివాజీ, కిలిమి ఎల్లారెడ్డి, బొల్లోజు వేణు, రత్నకుమారి, నూపా పోతయ్య, నూపా తిరుపతిరావు, పాల్వంచ రామారావు, సాధనపల్లి సతీష్, కంభం మెట్టు శ్రీనివాస్, వామనరావు, కోడిరెక్కల రాజారావు, కోటి, ముత్యాలరావు, తాటిపూడి రమేష్, అమరవాది శంకర్ తదితరులు పాల్గొన్నారు.



RNI NO APTEL/2012/53127 TELANGANA VANI TELUGU DAILY
తెలంగాణ వాణి
తెలుగు దినపత్రిక The Voice of Telangana
శనివారం । 8 । ఆగస్టు । 2026

# కొత్తగూడెం ఏరియా వర్క్‌షాప్‌ను సందర్శించిన జీఎం సి.హెచ్. వెంకటరమణ

**- ఉద్యోగులతో మాట్లాడి పనితీరు, సేఫ్టీపై దిశానిర్దేశం**

**- వర్క్‌షాప్‌లో నీటి సమస్య పరిష్కారానికి ఆదేశాలు**



**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 7 (తెలంగాణ వాణి)**

కొత్తగూడెం ఏరియా జనరల్ మేనేజర్ సి.హెచ్. వెంకటరమణ ఏరియా వర్క్‌షాప్‌ను తొలిసారి సందర్శించారు. ఆయన వర్క్‌షాప్‌కు వచ్చిన సందర్భంగా వర్క్‌షాప్ హెచ్‌ఓడి జె.కిష్టోఫర్ పూలబొకే, శాలువాతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో ఎస్వో.టు. జి.యం. గోవిందరావు, ఏజీఎం(ఈ&ఎం) రామకృష్ణ, ఐఎన్‌టీయూసీ వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్, వర్క్‌షాప్ ఇంజనీర్లు ఏ. ఉపేందర్ బాబు, రవికుమార్, ఐఎన్‌టీయూసీ ఫిట్ కార్యదర్శి ఎండి సత్తార్ పాషా, ఏఐటీయూసీ ఫిట్ కార్యదర్శి ఎం.మధుకృష్ణ పాల్గొన్నారు. అనంతరం జీఎం వర్క్‌షాప్‌లోని అన్ని సెక్షన్లను పరిశీలించి ఉద్యోగులను కలుసుకున్నారు. మిషన్ల పనితీరు, పంపు సెక్షన్‌లోని పంపులు, ఎలక్ట్రికల్ మోటార్లు, ట్రాన్స్‌ఫార్మర్లు, ఫ్యాబ్రికేషన్‌లోని గేర్ బాక్సులు, క్రషర్లు మరియు వాటి రిపేరింగ్ పనుల గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా పని చేసేటప్పుడు సేఫ్టీ పరికరాలు తప్పనిసరిగా వాడాలని, సేఫ్టీ నిబంధనలు పాటిస్తూనే పని చేయాలని ఉద్యోగులకు సూచించారు. వర్క్‌షాప్‌లోని రోడ్లు వర్షాలకు జలమయం అవుతున్నాయని గమనించి, ఈ సమస్యను సివిల్ అధికారులతో సమన్వయం చేసి త్వరగా పరిష్కరించాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఐఎన్‌టీయూసీ, ఏఐటీయూసీ నాయకులు, ఫ్యాబ్రికేషన్ మరియు మిషన్ సెక్షన్ ఉద్యోగులు జీఎంకు శాలువా కప్పి ఘన స్వాగతం పలికారు. కార్యక్రమంలో నాయకులు, కార్యకర్తలు, ఉద్యోగులు, మహిళా ఉద్యోగులు, ఆల్ ట్రేడ్ అప్రెంటిస్లు, డీఎల్‌ఆర్ కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

# 10న జైలు భరోను జయప్రదం చేయాలి

**సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు అధిక సంఖ్యలో పాల్గొనాలి: భూక్య రమేష్**




**కొత్తగూడెం, ఆగస్టు 7 (తెలంగాణ వాణి):**

కార్మికులు, కర్షకుల హక్కుల పరిరక్షణ కోసం ఆగస్టు 10న నిర్వహించే జైలు భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని సీఐటీయూ జిల్లా సహాయ కార్యదర్శి భూక్య రమేష్ పిలుపునిచ్చారు. కొత్తగూడెంలోని సింగరేణి కార్మికుల పని ప్రాంతాల్లో నిర్వహించిన ప్రచార కార్యక్రమాల్లో ఆయన మాట్లాడారు. కార్మిక వ్యతిరేక విధానాలను, నాలుగు లేబర్ కోడ్‌లను రద్దు చేయాలని, వ్యవసాయ కార్మికులకు మెరుగైన కూలి, రైతులకు గిట్టుబాటు ధర కల్పించాలని డిమాండ్ చేశారు. కార్మికులు, రైతులు ఐక్యంగా ఉద్యమించాలని కోరారు. ఆగస్టు 10న కొత్తగూడెం కేంద్రంగా జరిగే జైలు భరో కార్యక్రమానికి సింగరేణి కాంట్రాక్ట్ కార్మికులు పెద్ద సంఖ్యలో తరలిరావాలని భూక్య రమేష్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గుగులోత్ సక్రం ,రాణి, డి. వెంకటేశ్వర్లు, వెంకట్ ,రాధా, గోవిందు అజ్మీర శీను, భంగి తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణి కార్మికులకు హెచ్‌ఆర్‌ఏ పెంచాలి

**మున్సిపాలిటీల్లో 9 శాతం.. కార్పొరేషన్లలో 27 శాతం అమలు చేయాలి :**

**మంద నరసింహారావు**

**కొత్తగూడెం, ఆగస్టు 7 (తెలంగాణ వాణి):**



సింగరేణి కార్మికులకు హెచ్‌ఆర్‌ఏను తక్షణమే పెంచాలని సీఐటీయూ అనుబంధ సింగరేణి కాలరీస్ ఎంప్లాయీస్ యూనియన్ రాష్ట్ర అధ్యక్షుడు, జేబీసీసీ సభ్యుడు మంద నరసింహారావు డిమాండ్ చేశారు. మున్సిపల్ ప్రాంతాల్లో 9 శాతం, కార్పొరేషన్ ప్రాంతాల్లో 27 శాతం హెచ్‌ఆర్‌ఏను అమలు చేయాలని కోరారు. ప్రస్తుత నిబంధనల ప్రకారం డీఏ 25 శాతానికి చేరుకున్న కార్మికులకు మున్సిపల్ ప్రాంతాల్లో హెచ్‌ఆర్‌ఏను 8 నుంచి 9 శాతానికి, కార్పొరేషన్ ప్రాంతాల్లో 24 నుంచి 27 శాతానికి పెంచాల్సి ఉందన్నారు. డీఏతో హెచ్‌ఆర్‌ఏను అనుసంధానించి కేంద్ర ప్రభుత్వం జారీ చేసిన సర్క్యులర్ కారణంగా కార్మికులకు నష్టం జరుగుతోందని పేర్కొన్నారు. మున్సిపల్ ప్రాంతాల్లో డీఏ 25 శాతం దాటినందున 9 శాతం, కార్పొరేషన్ ప్రాంతాల్లో 27 శాతం హెచ్‌ఆర్‌ఏ అమలు చేయాల్సిన అవసరం ఉందన్నారు. సింగరేణి యాజమాన్యం ఈ పెంపును వెంటనే అమలు చేసి కార్మికులకు న్యాయం చేయాలని మంద నరసింహారావు ఒక ప్రకటనలో కోరారు.

# ఎస్.సి.బి నగర్‌లో వీధి కుక్కల స్వైరవిహారం

**భయాందోళనలో స్థానికులు, పాదచారులు**

**నియంత్రణ చర్యలు చేపట్టాలని**

**కాలనీవాసుల డిమాండ్**



**కొత్తగూడెం, ఆగస్టు 7 (తెలంగాణ వాణి)**

కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని ఎస్.సి.బి నగర్‌లో వీధి కుక్కల బెడద రోజురోజుకు పెరుగుతోంది. గత కొన్ని రోజులుగా ఈ ప్రాంతంలో కుక్కల సంఖ్య విపరీతంగా పెరిగిపోవడంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. పగలు, రాత్రి తేడా లేకుండా గుంపులుగా తిరుగుతున్న కుక్కలు పాదచారులు, ద్విచక్ర వాహనదారులపై దాడికి దిగుతున్నాయి. దీంతో కాలనీవాసులు నిత్యం భయం గుప్పెట్లో బతుకుతున్నారు.

**-నిద్ర కూడా కరువు...**

రాత్రి సమయాల్లో వినిపించే భయానక అరుపులు, మొరుగుళ్లతో స్థానికులు సరిగ్గా నిద్రపోలేకపోతున్నామని వాపోతున్నారు. చిన్న పిల్లలను బడికి పంపాలన్నా, వృద్ధులు, మహిళలు ఉదయం, సాయంత్రం నడకకు వెళ్లాలన్నా భయపడుతున్నారు. ద్విచక్ర వాహనాలను కుక్కలు వెంటపడి తరుముతుండటంతో అదుపు తప్పి కిందపడి గాయపడుతున్న ఘటనలు చోటుచేసుకుంటున్నాయి. గతంలో జిల్లాలోని పలు ప్రాంతాల్లో కుక్కల దాడి ఘటనలు నమోదైన నేపథ్యంలో ఎస్.సి.బి నగర్ వాసులు మరింత ఆందోళన చెందుతున్నారు.

**- అధికారుల చర్యలు లేవు**

కొత్తగూడెం మున్సిపాలిటీ కార్పొరేషన్‌గా రూపాంతరం చెందినా క్షేత్రస్థాయిలో సమస్యలు పరిష్కారం కావడం లేదని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఖాళీ స్థలాలు, చెత్త పేరుకుపోయే ప్రాంతాల్లో కుక్కలు గుంపులుగా చేరుతున్నాయి. ఈ సమస్యపై పలుమార్లు అధికారులకు ఫిర్యాదు చేసినా ఫలితం లేదని వారు చెబుతున్నారు. కార్పొరేషన్ యంత్రాంగం, పశుసంవర్ధక శాఖ సమన్వయంతో వీధి కుక్కలకు అనిమల్ బర్త్ కంట్రోల్ శస్త్రచికిత్సలు, రేబీస్ నిరోధక టీకాలు వేయాలి. ఎస్.సి.బి నగర్, పరిసర ప్రాంతాల్లో వీధి కుక్కలను పట్టుకోవడానికి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో ప్రత్యేక డ్రైవ్ నిర్వహించాలని కాలనీవాసుల ప్రధానంగా డిమాండ్ చేస్తున్నారు. సమస్య మరింత తీవ్రమయ్యేలోపు కొత్తగూడెం మున్సిపల్ కార్పొరేషన్ అధికారులు, జిల్లా యంత్రాంగం స్పందించి వీధి కుక్కల భయం నుండి విముక్తి కల్పించాలని కాలనీవాసులు కోరుతున్నారు.

# 12వ వేజ్ బోర్డు ఏర్పాటుపై కేంద్రం మొండి వైఖరి

**ఆగస్టు 10న దేశవ్యాప్తంగా కార్మిక గర్జన**

**వేతన హక్కుల కోసం ఐదు జాతీయ కార్మిక**

**సంఘాల ఐక్య పోరాటం**

**తక్షణమే వేజ్ బోర్డు కమిటీ ఏర్పాటు చేయాలని**

**జేఏసీ డిమాండ్**

**కొత్తగూడెం సింగరేణి, ఆగస్టు 7 (తెలంగాణ వాణి)**



దేశవ్యాప్తంగా బొగ్గు పరిశ్రమలో పనిచేస్తున్న కార్మికలకు సంబంధించి వేతన సవరణ కోసం తక్షణమే12వ వేజ్ బోర్డును వెంటనే ఏర్పాటు చేయాలని ఐదు కార్మిక సంఘాల జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు డిమాండ్ చేశారు. శుక్రవారం స్థానిక ఏఐటీయూసీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన ఏఐటీయూసీ, ఐఎన్టీయూసీ, సిఐటియు, హెచ్ఎంఎస్, టీబీజీకేఎస్ సంఘాల నాయకులు మాట్లాడారు. అయితే ఈనెల 10న దేశవ్యాప్తంగా అన్ని బొగ్గు పరిశ్రమల ముఖ్య కార్యాలయాల ఎదుట ధర్నా లో బాగంగా సింగరేణి వ్యాప్తంగా అన్ని జిఎం కార్యాలయాల ముందు ఉదయం 9 గంటలకు ధర్నా కార్యక్రమం నిర్వహించనున్నట్లు కార్మిక సంఘాల నాయకులు పేర్కొన్నారు. జాతీయ జేబీసీసీఐ సంఘాల పిలుపు మేరకు చేపట్టనున్న ఈ ఆందోళన కార్యక్రమంపై వివరించారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ అదనపు ప్రధాన కార్యదర్శి మిర్యాల రంగయ్య, ఐఎన్‌టీయూసీ నాయకులు త్యాగరాజు, సీఐటీయూ నాయకులు నర్సింహారావు, హెచ్ఎంఎస్ నాయకులు కృష్ణప్రసాద్, టీబీజీకేఎస్ నాయకులు తుమ్మ శ్రీనివాస్ మాట్లాడుతూ.. ఆగస్టు 10న దేశవ్యాప్తంగా నిర్వహించే ధర్నాలో బీఎంఎస్ మినహా ఐదు జాతీయ కార్మిక సంఘాలు ఒకే వేదికపై ఐక్యంగా పాల్గొంటున్నాయని తెలిపారు. వేజ్ బోర్డు ఏర్పాటును ఎందుకు ఆలస్యం చేస్తున్నారని ప్రశ్నించారు. కేంద్ర ప్రభుత్వం, బొగ్గు సంస్థల యాజమాన్యాలు నాలుగు లేబర్ కోడ్లను సాకుగా చూపిస్తూ 12వ వేజ్ బోర్డు ఏర్పాటును ఉద్దేశపూర్వకంగా జాప్యం చేస్తున్నాయని నాయకులు ఆరోపించారు. అలాగే “ఒక సంస్థఒక యూనియన్” విధానాన్ని అమలు చేసేందుకు ప్రయత్నాలు జరుగుతున్నాయని, ఇది కార్మికుల సంఘటిత హక్కులను బలహీనపరిచే చర్య అని విమర్శించారు. 10వ వేజ్ బోర్డులో 20 శాతం, 11వ వేజ్ బోర్డులో 19 శాతం వేతన పెంపును సాధించామని గుర్తుచేశారు. అదే స్ఫూర్తితో 12వ వేజ్ బోర్డులో కనీసం 30 శాతం వేతన పెంపు సాధించడమే లక్ష్యంగా అన్ని కార్మిక సంఘాలు సమన్వయంతో పోరాటం చేస్తున్నాయని తెలిపారు. ఆరు నెలల ముందే కమిటీ.. ఇప్పుడు ఎందుకు జాప్యం? 11వ వేజ్ బోర్డు అమలుకు ఆరు నెలల ముందుగానే కమిటీ ఏర్పాటు చేసిన విషయాన్ని నాయకులు గుర్తుచేశారు. అయితే జూలై 1 నుంచి ప్రారంభం కావాల్సిన 12వ వేజ్ బోర్డు కోసం ఇప్పటివరకు కమిటీని ఏర్పాటు చేయకపోవడం కేంద్ర ప్రభుత్వ నిర్లక్ష్యానికి నిదర్శనమని మండిపడ్డారు. కార్మికుల న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించాలని, 12వ వేజ్ బోర్డు కమిటీని తక్షణమే ఏర్పాటు చేసి చర్చలు ప్రారంభించాలని డిమాండ్ చేశారు. లేనిపక్షంలో దేశవ్యాప్తంగా ఉద్యమాన్ని మరింత ఉధృతం చేస్తామని కేంద్ర ప్రభుత్వం, బొగ్గు సంస్థల యాజమాన్యాలను హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఏఐటియుసి నాయకులు వంగ వెంకట్,వీరస్వామి,రమణమూర్తి, గట్టయ్య,సముద్రాల సుధాకర్,హుమాయూన్,సందబోయిన శ్రీనివాస్, భీమయ్య, నర్సింగరావు, ఐ ఎన్ టీ యు సి నాయకులు ఆల్బర్ట్, సి ఐ టి యు,మంద నర్సింహారావు, హెచ్ ఎం ఎస్ నాయకులు ఆంజనేయులు, ఆసిఫ్, టి బి జి కే ఎస్ నాయకులు తుమ్మ శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# అర్హతే ప్రామాణికం.. సంక్షేమ ఫలాలు అందరికీ

**కుల, మత, రాజకీయాలకు అతీతంగా ఇందిరమ్మ**

**ఇళ్లు.. ఆగస్టు 15 నుంచి కొత్త ఆసరా పింఛన్లు**

**తిరుమలాయపాలెంలో రూ.7.10 కోట్ల అభివృద్ధి**

**పనులకు శంకుస్థాపన: మంత్రి పొంగులేటి**



**తిరుమలాయపాలెం, ఆగస్టు 7 (తెలంగాణ వాణి)**

అర్హులైన ప్రతి కుటుంబానికి సంక్షేమ ఫలాలు అందించడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర రెవెన్యూ, గృహ నిర్మాణ, సమాచార, పౌర సంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కులం, మతం, రాజకీయాలకు అతీతంగా అర్హులైన ప్రతి కుటుంబానికి ఇందిరమ్మ ఇళ్లు అందిస్తామని స్పష్టం చేశారు. ఆగస్టు 15 నుంచి అర్హులైన వారికి కొత్త ఆసరా పింఛన్ల మంజూరు ప్రక్రియ ప్రారంభమవుతుందని తెలిపారు. శుక్రవారం తిరుమలాయపాలెం మండలంలో పర్యటించిన మంత్రి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. తిప్పారెడ్డిగూడెం నుంచి రాకాసి తండా వరకు రూ.2.10 కోట్లతో చేపట్టనున్న బీటీ రోడ్డు, హైదర్‌సాయిపేట, పాతర్లపాడు గ్రామాల్లో రూ.20 లక్షల చొప్పున నిర్మించనున్న పంచాయతీ కార్యాలయ భవనాలు, రాజారాం నుంచి తుమ్మగూడెం వరకు రూ.4.50 కోట్లతో నిర్మించనున్న బీటీ రోడ్డు పనులకు శ్రీకారం చుట్టారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ రాష్ట్రంలో అభివృద్ధి,సంక్షేమాన్నిసమతూకంతోముందుకుతీసుకెళ్తున్నామని చెప్పారు. గ్రామాల అభివృద్ధికి ప్రభుత్వం ప్రాధాన్యత ఇస్తోందని, తిప్పారెడ్డిగూడెం, హైదర్‌సాయిపేట, పాతర్లపాడు, రాజారాం గ్రామాలకు ఇప్పటికే కోట్లాది రూపాయల నిధులు మంజూరు చేసి రోడ్లు, వంతెనలు, సీసీ రోడ్లు, ఇతర మౌలిక వసతుల పనులు చేపట్టినట్లు వివరించారు. పేదల సంక్షేమానికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని, 200 యూనిట్ల వరకు ఉచిత విద్యుత్, కొత్త రేషన్ కార్డులు, సన్నబియ్యం పంపిణీ, మహిళలకు ఉచిత ఆర్టీసీ ప్రయాణం వంటి పథకాలు అమలు చేస్తున్నామని తెలిపారు. రైతులకు రైతు భరోసా కింద ఎకరాకు రూ.6 వేల పెట్టుబడి సాయం అందించడంతో పాటు సన్నరకం వరికి మద్దతు ధరతో పాటు క్వింటాల్‌కు రూ.500 బోనస్ ఇస్తున్నామని పేర్కొన్నారు.

**ఇందిరమ్మ ఇళ్లలో పారదర్శకత**



పేదల సొంతింటి కలను నెరవేర్చేందుకు ప్రభుత్వం ఇందిరమ్మ ఇళ్ల పథకాన్ని ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తోందని మంత్రి తెలిపారు. మొదటి, రెండో విడతలతో పాటు హైదరాబాద్‌కు కలిపి మొత్తం 8 లక్షల ఇళ్లను మంజూరు చేసినట్లు చెప్పారు. రానున్న విడతల్లోనూ అర్హులకు ఇళ్లు మంజూరు చేస్తామని స్పష్టం చేశారు. ఇందిరమ్మ ఇళ్ల కోసం ఎవరూ ఒక్క పైసా కూడా చెల్లించాల్సిన అవసరం లేదని, పూర్తిగా పారదర్శకంగా పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. ఇంటి నిర్మాణ పురోగతికి అనుగుణంగా బిల్లులు నేరుగా లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తామని చెప్పారు. ఆగస్టు 15 నుంచి కొత్త ఆసరా పింఛన్ల మంజూరు ప్రక్రియ ప్రారంభమవుతుందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందేలా చర్యలు తీసుకుంటామని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్‌ఈ వెంకట్‌రెడ్డి, హౌసింగ్ పీడీ శ్రీనివాస్, డీపీఓ వినోద్‌కుమార్, ఆర్డీఓ శ్రీనివాస్, తహసీల్దార్ విల్సన్, ఎంపీడీఓ సిలార్ సాహెబ్, స్థానిక ప్రజాప్రతినిధులు, అధికారులు, గ్రామస్థులు తదితరులు పాల్గొన్నారు.